

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ముఖ్యమంత్రి పర్యటన పై ప్రాథమిక సమావేశం



రాజమహేంద్రవరం డిసెంబర్ 26, ప్రభాత వార్త బ్యూరో : వై ఎస్ ఆర్ భరోసా పెన్షన్ పథకం 3 వ విడత పెంపు చేసే కార్యక్రమానికి తూర్పు గోదావరి జిల్లా వేదిక కానున్న నేపథ్యంలో ఆ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత స్పష్టం చేశారు. సోమవారం రాత్రి సిఎం పర్యటన ముందస్తు ఏర్పాట్లు పై జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్ లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మాధవీలత మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానం వేదిక కానున్న దన్నారు. ఈ పర్యటనకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్ల పై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అధికారుల మధ్య సమన్వయం సాధించడం ద్వారా సిఎం పర్యటన విజయవంతం చేయాలని పేర్కొన్నారు. సభకు వొచ్చే వాహనాలు పార్కింగ్ సౌకర్యం, ప్రజల సౌకర్యార్థం రూట్ మ్యాప్ ముందస్తుగా సిద్దం చెయ్యాలని మాధవీలత తెలియచేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్ , డి ఆర్వో జీ. నరసింహులు, ఆర్డీవోలు, జిల్లా అధికారికారులు హాజరయ్యారు.

## క్రిస్మస్ వేడుకల్లో పేదలకు చీరలు పంపిణీ...




అమలాపురం రూరల్ , డిసెంబర్ 26, (ప్రభాతవార్త): క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి హౌస్ ఆఫ్ చర్చ్ లో సోమవారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పేదలకు చీరలు పంపిణీ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వన్నె చింతలపూడి పిఏసిఎస్ అధ్యక్షులు జంపన రమేష్ రాజు ఆర్థిక సాయంతో సుమారు 40 మంది పేద మహిళలకు ఉచితంగా చీరలు అందించి ఆయన దాతృత్వాన్ని చాటుకున్నారు. అనంతరం జరిగిన సభకు పాస్టర్ పి బుజ్జి బాబు అధ్యక్షత వహించగా రమేష్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఏసు జననం ప్రపంచ మానవాళికే శుభ సూచకమన్నారు. ప్రభువును మనస్సుతో ప్రార్థిస్తే అనుకున్న కార్యాలు నెరవేరుతాయని, అంతటి గొప్ప మహిమగల దేవుడు ఏసు ప్రభువు అని రమేష్ రాజు కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామ, రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు పాటలతో ఆ ప్రాంగణం పులకించింది. ప్రభు వాక్యంతో సంఘు కాపరుల్లో మార్పు వచ్చింది. ఇలా క్రిస్మస్ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి.

## స్పందనలో కలెక్టర్ స్పందించలేదు..



. అమలాపురం రూరల్, డిసెంబర్ 26, (ప్రభాతవార్త): విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాల నిర్మించాలంటూ కలెక్టర్ స్పందనలో సోమవారం ఫిర్యాదు చేస్తే కలెక్టర్ పట్టించుకోలేదు... మీకు సంబంధం ఏమిటంటే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు... చివరకు ఫిర్యాదు స్వీకరించినట్టు రసీదు ఇవ్వలేదు... ఇలా అయితే ఎలా... భారత రాజ్యాంగాన్ని అనుసరించి పౌరుడిగా ప్రశ్నించే హక్కు లేదా అంటూ వీసీకే పార్టీ జిల్లా అధ్యక్షులు బొంతు రమణ ఆవేదనతో మాట్లాడారు. అంతేకాకుండా రాతపూర్వకంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు. అమలాపురం రూరల్ మండలం కామనగురువు చిట్టమ్మ చెరువు ప్రాంతంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మూడు సంవత్సరాల క్రితం తొలగించారు. అప్పటి నుండి స్కూల్ నిర్మాణం జరగకపోవడంతో చర్చ్ లో కొంతకాలం పాఠశాలను కొనసాగించారు. ప్రస్తుతం రామాలయంలో పాఠశాల నడుపుతున్నారు. పాఠశాలలో సరియైన సదుపాయాలు లేక వారి పిల్లలను తల్లిదండ్రులు పాఠశాలకు పంపించడం లేదని రమణ ఆరోపించారు. ఈ సమస్యకు పరిష్కారం చూపాలంటే వీసీకే పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ స్పందన లో ఫిర్యాదు చేశామని, అయితే తమ సమస్యను జిల్లా కలెక్టర్ పట్టించుకోలేదని, ఇచ్చిన ఫిర్యాదుకు రసీదు ఇవ్వకపోగా మీకు ఏమి సంబంధం అంటూ కలెక్టర్ మాట్లాడారని, భారత రాజ్యాంగాన్ని అనుసరించి పౌరుడిగా మాట్లాడే హక్కు కూడా లేదా అంటూ రమణ ఆవేదన చెందారు. ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పాఠశాల భవనం నిర్మించకపోతే ఉద్యమం చేపడతామని రమణ తేల్చి చెప్పారు.

## రోడ్డుపై వికలాంగుడు మృతి



అమలాపురం, డిసెంబర్26,ప్రభాతవార్త : అమలాపురం పట్టణ పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రధాన రహదారిపై వికలాంగుడు మృతి చెందాడు.మూడు చక్రాలపై సైకిల్ పై ప్రాణం కోల్పోయివున్నాడు. స్థానిక వైసిపి నేతలు మృతి చెందిన వికలాంగుని అంత్యక్రియలకి ఏర్పాటు చేసి తమసేవాబావాన్ని చాటుకున్నారు. వికలాంగ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వంటెద్దు వెంకన్నాయుడు, నాయకులు రాజి గోపి, బండారు గోవిందు, నాగారపు పరశు రాముడు తదితరులు ఉన్నారు.


## ఘనంగా వంగవీటి, జక్కంపూడి వర్ధంతి



అమలాపురం, డిసెంబర్26,ప్రభాతవార్త : దివంగత నేతలు వంగవీటి మోహన రంగా జక్కంపూడి నాగేశ్వరరావు వర్ధంతి సందర్భంగా అమలాపురం లో ఘనంగా నివాళులర్పించారు.స్థానిక నల్లవంతెన వద్ద గల రంగా, జక్కంపూడి విగ్రహాలకు పలువురు పులమాలలు వేసి నివాళి అర్పించారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ జక్కంపూడి కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో అమలాపురం మునిసిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి,డెల్టా చైర్మన్ కుడుపూడి బాబు, నాయకులు చెల్లిబోయిన శ్రీను, కల్వకొలను తాతాజీ,మట్టపర్తి నాగేంద్ర, జున్నూరి వెంకటేశ్వరరావు,కుడుపూడి భారత్,సుంకర స్వామి నాయుడు,జిల్లావర్డు బోర్డు చైర్మన్ షేక్ కాధర్, సుధా గణపతి, అడపా బాబులు, కర్రీ రాఘవులు, కోటిపల్లి బాపన్న, రమేష్ జిలెళ్ళ, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి, మరియు లూయిా అంధుల పాఠశాలలో పాలు, బ్రడ్, పండ్లు పంచిపెట్టారు. ఈధరపల్లి బస్ స్టాండ్ సెంటర్, కల్వకోలను వీధిలలోని వంగవీటి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

జనసేన ఆధ్వర్యంలో సామాజిక విప్లవయోధుడు,పేద,బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా వర్థంతి ని పురస్కరించుకొని శుభకలశం సెంటర్ లో రంగా విగ్రహానికి పూలవమాల వేసి అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్చి శెట్టిబత్తుల రాజబాబు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మహాదశ నాగేశ్వరరావు, సూదా చిన్న, చింతపల్లి చిన్న,పొణకల ప్రకాష్,అడపా ఎస్పీ,జాంబ,సూదా లక్ష్మణ్,సత్తి శ్రీనివాస్,అర్లపల్లి బుజ్జి,చింతపల్లి శివ,కడియం సతీష్, పోతుమూడి రవి,కడిమి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం.జగన్ కు కాపు ఉద్యమనేత ముద్రగడ బహిరంగ లేఖ



MUDRAGADA PADMANABHAM
Date : 26-12-2022



కిర్లంపూడి (గండేపల్లి) డిసెంబర్ 26 (ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాపులకు ఇ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లు అమలు చెయ్యాలని సి.ఎం జగన్ మోహన్ రెడ్డి ని కోరుతూ కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం లేఖ విడుదల చేశారు.ఆ లేఖలో బలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాలు పోగొట్టుకున్న రిజర్వేషన్ విషయమైగతంనూ లేఖ రాశాను. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఇ.డబ్ల్యూ.ఎస్ పై సానుకూలంగా తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. ఆర్టికల్ 342A(3) ప్రకారం EWS రిజర్వేషను రాష్ట్రంలో అమలుచేసుకోవచ్చు రాజ్యసభలో ఎం.పి జి.వి.ఎల్ అడిగిన ప్రశ్నకి ఈనెల 21న కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి భౌమిక్ సమాధానం చెప్పారని ఈ విషయాలు పరిశీలించి ఎ.పి.లో కాపులకు రిజర్వేషన్ ఇవ్వడానికి దృష్టి పెట్టాలని కోరారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో సి.ఎం జగన్ గెలుపుకు కాపులు ఉపయోగపడ్డారని ఎవరి కోటాలోనూ వాటా పెట్టమని అడగడం లేదని మరొకసారి మా కాపు జాతి మీ విజయానికి ఉపయోగపడేలా చూసుకుంటే బాగుంటుందని సూచించారు. ఎన్నో కులాల వారి అభివృద్ధికి ఎన్నో పథకాలు దానం చేస్తూ వారి జీవితాలలో వెలుగు నింపుతున్నారు ఎన్టీఆర్, వై.ఎస్.ఆర్ ను ప్రజలు దేవుడిగా బావించారు పేద వర్గాలకు మంచి చేసి మీరు కూడా ప్రజల ప్రేమకు పునాదులు వేసుకోమని కోరుచున్నాను. రిజర్వేషను కల్పించి పేద కాపులకు న్యాయం చేయమని తమరిని కోరుచున్నాని ముద్రగడ లేఖలో పేర్కొన్నారు.

## కలెక్టరు గారూ కారుణ్య మరణానికి అనుమతివ్వండి
## ఒక మహిళ అవేదన




ముమ్మిడివరం, డిశంబర్ 26, (ప్రభాత వార్త) : కలెక్టరు గారూ మా కుటుంబం కారుణ్య మరణానికి అనుమతి ఇవ్వండి అంటూ ఒక మహిళ అర్జీ పెట్టుకుంది. ఇక జీవించలేను తాము చనిపోయేందుకు తమకు అనుమతి ఇవ్వమని వేడుకుంటోంది. అంతటి కష్టం ఆ తల్లికి ఏమివచ్చిందంటూ ఆరా తీయగా హృదయం ద్రవించే కధనం వెలుగు చూసింది. ఆమె భర్త మరణించి మూడు సంవత్సరాలు అయింది. అతను బ్రతికి ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఆదాయపన్ను కట్టాడంటూ ఆమెకు ఆధారంగా ఉన్న పించను పీకి వేయడంతో బ్రతకలేక ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కొమానపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్, సత్యశ్రీ దంపతులు తమ ఇద్దరు కుమారులతో ఎంతో అన్యోన్యంగా ఆనందంగా జీవించేవారు. శ్రీనివాస్ నాగపూర్‌లో ఒక ఫ్యాక్టరీలో సూపర్ వైజరుగా పనిచేసి బాగా సంపాదించేవాడు. తన ఇద్దరు పిల్లలను మంచి కాన్వెంట్‌లో చదివించేవారు. ప్రభుత్వానికి ఆదాయపన్ను కూడా కట్టేవాడు. వీరిపై విధి పగబట్టింది శ్రీనివాస్ ఆరోగ్యం క్రమంగా క్షీణించసాగింది. వేరే ప్రాంతానికి మారితే ఆరోగ్యం కుదుటపడుతుందని భావించిన వారి కుటుంబం షిర్డీకి చేరి అక్కడ మరో కంపెనీలో శ్రీనివాస్ పనికిచేరాడు. షిర్డీలో అతని ఆరోగ్యం మరింత క్షీణించడంతో తమ సొంతగ్రామానికి వచ్చేసాడు. ఇక్కడికి వచ్చిన తరువాత అనేక ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్నాడు. తిరుపతి రుయా హాస్పిటల్ వంటి ఆసుపత్రిల చుట్టూ తిరిగాడు. తాను సంపాదించినదంతా ఖర్చు అయిపోగా అప్పులు కూడా చేసి ఖర్చుపెట్టినా ఫలితం లేకపోవడంతో మూడు సంవత్సరాల క్రితం అతని రెంటు కిడ్నీలు పూర్తిగా పాడవడంతో మృతి చెందాడు. అప్పటినుండీ సత్యశ్రీ తన 12,13 సంవత్సరాల కుమారులతో ఊరిలోనే ఉంటూ కూలీపనులకు వెళ్లి తన పిల్లను పోషించుకుంటోంది. తన పిల్లలను ప్రభుత్వానికి పాఠశాలలో చదివిస్తుంది. వీరి పిల్లలకు అమ్మవడి వంటి ప్రభుత్వ పథకాలు ఏమీ అందడంలేదు. అయినా తన రెక్కల కష్టంతో బిడ్డలను సాకుతోంది. గత సంవత్సరం ఆమెకు విడో పించను ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రతీనెలా వచ్చే పించను ఈ నెల రాకపోవడంతో ఏమిటా అని ఆరా తీయగా. తన భర్త బ్రతికి ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఆదాయం పన్ను చెల్లించేవాడని, గతంలో ఆదాయంపన్ను చెల్లించినందున ఇప్పుడు ఆమె పించను నిలిపి వేస్తున్నట్లు అధికారుల నుండి సమాధానం వచ్చింది. దీనితో ఆమె హతాశురాల్కైంది, ప్రస్తుతం తన ఆరోగ్యం కూడా బాగా లేకపోవడంతో కూలిపనులకు కూడా వెళ్లలేకపోవడం, ప్రభుత్వం తన పించను నిలిపివేయటంతో ఆమెకు బ్రతుకుపై విరక్తి కలిగింది. తాను చనిపోతే తన బిడ్డలు అనాధలవుతారని భావించి తనతో పాటు తన కుమారులకు కూడా కారుణ్య మరణం పొందేందుకు అనుమతి ఇవ్వాలని, లేదా ప్రభుత్వం తన పించను పునరుద్దరించి, అమ్మవడి వంటి పథకాలను తన పిల్లకుకూడా అందచేయాలని వేడుకుంటోంది. లేని పక్షంలో జిల్లా కలెక్టరును కలిసి తమకు కారుణ్య మరణం ప్రసాదించమని వేడుకుంటానని మీడియాముందు ఆవేదన వ్యక్తం చేస్తోంది.

## ఆవ భూముల్లో జరిగిన అవకతవకలనుబయట పెట్టేందుకు
## స్థానిక ఎమ్మెల్యేచర్యలు తీసుకోవాలి



కోరుకొండ డిసెంబర్ 26 (ప్రభాతవార్త) కోరుకొండ మండలం బూరుగుపూడి సమీపంలో ఉన్న ఆవ భూములను ఇళ్ల నిర్మాణాల పేరుతో సేకరించిన భూములలో జరిగిన అవకతవకలను స్థానిక ఎమ్మెల్యే చిత్తశుద్ధితో వ్యవహరించి, కుంభకోణాన్ని బయటపెట్టి లబ్ధిదారులకు న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సేకరించిన భూముల కొనుగోలు వ్యవహారంలో జరిగిన అవకతవకలను ఆయా రైతుల ఎకౌంట్లో వేసిన సొమ్మును ఎవరెవరికి ట్రాన్స్ఫర్ అయ్యింది ఎవరు లబ్ది పొందారు అన్నది రైతు ఎకౌంట్లను ఆధారంగా తీసుకొని విచారణ జరిపితే నిజం బట్టబయలు అవుతుందని అన్నారు. ఆవ భూమి నివాసయోగ్యం కాదని ప్రెస్ మీట్ లలో కూడా గతంలో స్థానిక ఎమ్మెల్యే చెప్పడం జరిగిందని,ఇప్పటికీ అవకతవకలపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. కోర్టుకు సరైన ఆధారాలు ఇవ్వని కారణంగా కేసు కొట్టి వేయడం జరిగిందని, కోర్టుకు అఫ్ఫిలు చేసిన వారు పూర్తి ఆధారాలు ఎందుకు ఇవ్వలేదో అన్నది ప్రశ్నార్ధకంగా ఉందన్నారు. ఆవు భూముల్లో ఆర్థిక కుంభకోణం జరిగిందని సమాజం కోడే కూసిందని భూములు ఇచ్చిన రైతులకు ఎవరెవరికి ఎంత చేరిందన్నదానిపై చర్యలు ఏమైనా తీసుకున్నారా అని అన్నారు. మూడు సంవత్సరాలు అదే భూముల్లో కేసు కోర్టులో ఉండగా మొక్కజొన్న పండించారన్న విషయంపై ఏవిధంగాస్పందించారన్నారు. కేసు కొట్టి వేసిన తర్వాత అదే భూముల్లో ఇళ్ల నిర్మాణాలకు ప్రచారం జరుగుతుందని అయితే ఆ భూమిని మట్టితో నింపడానికి 100 కోట్ల రూపాయలకు ఒక ప్రతినిధి ద్వారా ఒప్పందాలు జరుగుతున్నట్లు ప్రజలు చెవులు కోరుకుంటున్నారని ఇది నిజమేనా.. నిజం కాకపోతే ఆవభూముల్లో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అడపా వీరబాబు, మారిశెట్టి రమణ, రొంగల శ్రీను, పరసా శ్రీను, పీతా శ్రీను, కట్టా సత్తిబాబు, కొయ్యా సామ్యూల్, చిట్టిప్రోలు పద్దరాజు, ప్రగళ్లపాటి శ్రీనివాస్, గంగిశెట్టి సత్తిబాబు, నూనె వెంకన్న, కోర్పు బుజ్జి, ధర్మరాజు పలువురు పాల్గొన్నారు.

# తెలుగుదేశం నాయకుల ఖర్మను దేవుడే చూసుకుంటాడు.

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి



రావులపాలెం, డిసెంబరు 25 (ప్రభాతవార్త) : ఇదేం ఖర్మ అని తిరుగుతున్న తెలుగుదేశం నాయకులను వారి హయాంలో ఏం చేశారో లెక్కలు అడిగి, జగన్ ప్రభుత్వం గత మూడేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వారికి చూపించి బుద్ధి చెప్పాలని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ప్రజలను కోరారు. తెలుగుదేశం నాయకుల ఖర్మను దేవుడే చూసుకుంటాడని ఎద్దేవా చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి వైసీపీ ప్రభుత్వం అందించిన పథకాల వివరాలను వివరించారు. ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అర్హులైన అందరికీ కుల, మత, ప్రాంత, వర్గ, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని జగ్గిరెడ్డి అన్నారు.

# ఇంటింటికి మంచినీరు సౌకర్యం కల్పించడమే మా లక్ష్యం



గండేపల్లి డిసెంబర్ 26 (ప్రభాతవార్త): ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ ఇంటింటికి త్రాగునీరు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి నిధులు కేటాయించి గ్రామంలోని మురికి నీటిని గ్రామం వెలుపలకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వసంత్ తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న పనులను సోమవారం పరిశీలించారు.

# రావులపాలెంలో యువకుడిపై కత్తితో దాడి



రావులపాలెం, డిసెంబరు 26 (ప్రభాతవార్త) : రావులపాలెం సి.ఆర్.సి రోడ్డులో సోమవారం సాయంత్రం ఒక యువకుడిపై మరొక యువకుడు కత్తితో దాడి చేసాడు. వీపు భాగంలో కత్తితో పొడవడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల సమాచారంతో వెంటనే అతడిని 108 అంబులెన్స్ లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులకు సమాచారం అందించినట్లు వైద్యులు తెలిపారు. తనది ఇచ్ఛాపురం అని ఎలక్ట్రికల్ పని నిమిత్తం వచ్చినట్టు ఆ యువకుడు చెబుతున్నాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని రావులపాలెం అడిషనల్ ఎస్సై సురేంద్ర తెలిపారు.

# తూరంగి గ్రామంలో గడపగడపకు

## మన ప్రభుత్వం పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు



కాకినాడ రూరల్, డిసెంబర్ 26 (ప్రభాతవార్త): రూరల్ మండలం తూరంగి గ్రామంలో సచివాలయం రెండు పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుని తక్షణం పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని నవరత్న పథకాలు, పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ కార్యక్రమం నిర్విరామంగా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బలగం ప్రసన్నకుమార్, అనిశెట్టి రామకృష్ణ, బాబులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం చక్రపాణిరావు, సచివాల సిబ్బంది, వాలంటీర్లు వైసిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం త్రాగితే చర్యలు తప్పవు

## జగ్గంపేట ఎస్సై రఘునాథరావు హెచ్చరిక.



జగ్గంపేట డిసెంబర్ 26 ప్రభాతవార్త బహిరంగ ప్రదేశాలలో మద్యం త్రాగితే చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్సై రఘునాథరావు హెచ్చరించారు. దీనిలో భాగంగా సోమవారం రాత్రి బహిరంగ ప్రదేశాల్లో మద్యం త్రాగుతున్న వారిపై జగ్గంపేట ఎస్సై రఘునాథరావు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో, గుర్రప్పాలెం రోడ్డులో పోలవరం కాలువ గట్టు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న పదిమంది వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్ఐ రఘునాథరావు తెలిపారు. మద్యం త్రాగుతూ పట్టుబడ్డ పదిమంది వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఉదయం కోర్టులో హాజరు పరచడం జరుగుతుందన్నారు.

# వంగవీటి మోహనరంగా కి వర్ధంతి వేడుకలు జనసేన పార్టీ



ఈ గన్నవరం డిసెంబర్ 26 (ప్రభాతవార్త) మండలం దుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచి వారి పక్షాన పోరాడిన మహనీయుడు వంగవీటి మోహనరంగా అని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్ అన్నారు. ఈ మేరకు పి. గన్నవరం గోదావరి అక్విడక్టు వద్ద జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సాధనాల జేడి ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు యడ్ల ఏసు భాస్కరరావు, కర్రీ బాబురావు, షేక్ దొర బాబు, తాటికాయల శ్రీనివాస్, తాటికాయల వెంకటేష్, సుంకర నందు, పాలురి ఫణి, సాధనాల కాళీ కృష్ణ, సలాధి సోమి శేఖర్, యర్రంశెట్టి రమణ, గణేశుల చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ మృతికి సంతాపం



ముమ్మిడివరం, డిశంబర్ 26, (ప్రభాత వార్త) : గుండెపోటుతో మృతి చెందిన ముమ్మిడివరం మండలం చినకొత్తలంక గ్రామానికి చెందిన పితాని రామకృష్ణ(38) భౌతికకాయానికి జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ సోమవారం ఘన నివాళులు అర్పించారు. రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. జనసేన పార్టీ వారికి ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో నాయకులు సానబోయిన మల్లికార్జునరావు, చిట్టూరి దొరబాబు, విత్తనాల అర్జున్, సానబోయిన వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో సాంకేతిక ఆవిష్కరణకు జగన్ ప్రభుత్వం శ్రీకారం



అనపర్తి డిసెంబర్ 26 ప్రభాతవార్త : విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకు పరిమితం కాకుండా రాష్ట్ర విద్యా వ్యవస్థలో సాంకేతిక ఆవిష్కరణకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన అనపర్తిలో గల బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల,కె.ఏ.ఆర్. ఉన్నత పాఠశాల ఈ మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక ద్వారంపూడి బుల్లెమ్మాయి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఎమ్మెల్యే ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. సామాన్యుల పిల్లలకు కార్పొరేట్ విద్య అందించాలన్న ఉన్నత ఆశయంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జడ్పీటీసీ సత్తి గీతా వరలక్ష్మీ వెంకటరెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ (బుజ్జి), సర్పంచ్ వారా కుమారి, ఉప సర్పంచ్ చిర్ల వీర రాఘవరెడ్డి, రాష్ట్ర బట్ట రాజు కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖ చిట్టి రాజు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి 'రంగా'కు ఘన నివాళి



కడియం, డిసెంబర్ 26(ప్రభాతవార్త): పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు పలువురు నేతలు. విజయవాడ తూర్పు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహన్ రంగా 34వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన అభిమానులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కడియం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నెలకొల్పిన రంగా విగ్రహానికి పూలమాలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాధవ రాయుడు పాలెం గ్రామ సర్పంచ్ అన్నం దేవుల చంటి, కడియం గ్రామ ఉపసర్పంచ్ వెలుగుబంటి నాని, వివిధ పార్టీనాయకులు ఆదిమూలం సాయిబాబా, తాడాల చక్రవర్తి, చిక్కాల ఉమామహేశ్వరరావు, కొత్తూరు బాల నాగేశ్వరరావు, ఈలి గోపాలం, కళ్యాణపు సూరిబాబు, సాపిరెడ్డి కామేష్, ఆకుల సుధాకర్ శాఖా పట్టాభి, అడపా సుబ్రహ్మణ్యం, కామిశెట్టి వెంకటేష్ , చిలుకూరు రామకృష్ణ, దొడ్డా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


# వంగవీటి... జక్కంపూడిలకు ఘన నివాళులు...



అమలాపురం రూరల్, డిసెంబర్ 26, (ప్రభాతవార్త): మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన్ రంగ, జక్కంపూడి నాగేశ్వరరావు వర్ధంతులను పురస్కరించుకుని సోమవారం పలువురు ఘన నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగ, జక్కంపూడి నాగేశ్వరరావుల వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక నల్ల వంతెన వద్ద గల రంగా, నాగేశ్వరరావు విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈదరపల్లి బస్టాండ్ సమీపంలో గల రంగ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఏరియా ఆసుపత్రి, లూయి అంధుల పాఠశాలల్లో రోగులకు పాలు, బ్రెడ్స్ , పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్రమణి, చెల్లిబోయిన శ్రీనివాసరావు, గోదావరి సెంట్రల్ డెల్టా బోర్డ్ చైర్మన్ కుడుపూడి వెంకటేశ్వర, జడ్పీటీసీ పందిరి శ్రీహరి రాంగోపాల్, వక్ఫ్ బోర్డ్ జిల్లా చైర్మన్ ఎస్.కె ఖాదర్, రాష్ట్ర కాపు నాయకులు కల్వకొలను తాతాజీ, నాయకులు మట్టపర్తి నాగేంద్ర, ఒంటెద్దు వెంకన్న నాయుడు, జున్నూరి వెంకటేశ్వరరావు, అగ్రికల్చర్ బోర్డ్ డైరెక్టర్ కుడిపూడి భరత్, మండపేట ఇంచార్జ్ భూషణ్, సుంకర స్వామి నాయుడు, కల్వకొలను బాబి, సుధా గణపతి, అడపా బాబులు, తోరం గౌతమ్, కల్వకొలను ఉమా, కర్రి రాఘవులు, కోటిపల్లి బాపన్న, సలాది గుప్పి , జిల్లెళ్ళ రమేష్ , కర్ర చిన్ని తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థుల భవిష్యత్ ని తీర్చిదిద్దుతున్న జగనన్న

## గోకవరం మండలానికి 951 ట్యాబ్ లు



గోకవరం. డిసెంబర్ 26 ప్రభాత. వార్త : గోకవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతున్నారని, విద్యార్థుల భవిష్యత్ ని తీర్చి దిద్దుతున్నారని గోకవరం మండల జడ్పీటీసీ దాసరి శ్రీ రంగ రమేష్ అన్నారు.. సోమవారం గోకవరం మండలంలో పాఠశాలల్లో ట్యాబ్ లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరిస్తున్నారని అన్నారు. రైతుల గురించి ఆలోచించి ముసురిమిల్లి కాలువ పై వెంటనే వంతెనకు శంఖుస్థాపన చేశారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఎన్నో అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. విద్యార్థుల కోసం ట్యాబ్ లు ఇస్తున్నారని, ఇటువంటి కార్యక్రమం ఎవరు ఇప్పటి వరకు చేయలేదని అన్నారు. గోకవరం మండలానికి 951 ట్యాబ్ లు వచ్చాయని, వీటిని 8 వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తారని చెప్పారు. 8 వ తరగతిలో ట్యాబ్ వాడడం అనేది ఎప్పుడు లేదని, ఇది కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వల్లే సాధ్యం అయిందని అన్నారు.

# అగ్ని ప్రమాద బాధితుల కు తమ్మయ్య బాబు ఆర్థిక సహాయం



శంకవరం డిసెంబర్ 26 ప్రభాతవార్త : శంకవరం మండలంలోని నెల్లిపూడి గ్రామంలో అగ్ని ప్రమాదానికి దగ్ధమైన గృహాలకు జనసేన అండగా ఉంటామని ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వరుపుల తమ్మయ్య బాబు పేర్కొన్నారు జనసేన సానుభూతి పరులు దుప్పట్లు, బోజనాలు,బియ్యం, కూరగాయలు ఇచ్చారు మరింత ఆర్థిక సహాయం చేసి వారికీ అండగా ఉంటామని ప్రభుత్వము పెద్ద మనసు చేసుకొని వీరికి తక్షణమే అన్ని వసతులు ఏర్పాటు చేయాలి అని తాత్సారం పనికి రాదని తెలియజేశారు మరియు నెల్లిపుడి ప్రముఖ నాయకులు బుజ్జి. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి నల్లల రామక్రిష్ణ ఏలేశ్వరం మండలం అధ్యక్షులు పెంటకోట మోహన్, పలివెల వెంకటేష్, గోవిందు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# పేదల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతర పోరాటం



సఖినేటిపల్లి,డిసెంబర్ 26,ప్రభాత వార్త: పేదల సమస్య పై నిరంతరం పోరాటం చేసేది భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్ చార్జ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేగ ప్రభాకరరావు అన్నారు. సోమవారం సఖినేటిపల్లి మండలంలోని గొంది శాంతినగర్ నందు ఆంధ్రప్రదేశ్ దేవాలయ ధర్మాదాయ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా దేగ ప్రభాకరరావు పాల్గొని నూతనంగా నిర్మించిన భారత కమ్యూనిస్టు పార్టీ స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరా మల్లిబాబు, సర్పంచ్ దొండపాటి రవికుమార్, ఎంపీటీసీ కొల్లాబత్తుల సుభాకర్, జిల్లా రైతు సంఘం కన్వీనర్ తాతాజీ, జంపన ప్రసాదరావు, బుజ్జిబాబు, చిట్టిరాజు, గెద్దం ప్రభాకరరావు, గంగాజలం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంగా వర్ధంతి



సఖినేటిపల్లి,డిసెంబర్ 26,ప్రభాత వార్త: కేశవదాసుపాలెం కాలవవోగ సెంటర్లో బడుగు బలహీన వర్గాల నాయకుడు,మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన్ రంగా 34వ వర్ధంతి ఘనంగా జరిగింది.మాజీ సర్పంచ్ పోతురాజు నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో రత్న మెమోరియల్ ఎస్సీ సంక్షేమ సంఘం మరియు గ్రామస్తుల సమక్షంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చొప్పల బాబూరావు, ఉండపల్లి అంజి, రావూరి నాగు, చొప్పల మర్తయ్య,చెవ్వాకుల సోమరాజు,తాతాజీ, మేడిది మోహన్,పోతు రాజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటంలో అసువులు బాసిన వీరుడు 'మోహన్ రంగా'
## ఎంపీపీ దొమ్మేటి..



అంబాజీపేట, డిసెంబరు 26, ప్రభాతవార్త : ప్రజాపోరాటంలో అసువులు బాసిన వీరుడు వంగవీటి మోహన్ రంగా అని, నేటి యువత రంగా ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడవాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు సూచించారు. కాపు నాయకుడు, దివంగతనేత వంగవీటి మోహన రంగా 34వ వర్ధంతిని అంబాజీపేటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ ఎదురుగా ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు కొర్లపాటి కోటబాబు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పీకేరావు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ పేరి శ్రీను, ఏఎంపీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, నాయకులు సూదాబత్తుల రాము, మట్టపర్తి యజ్ఞశ్రీ, ఉందుర్తి నాగబాబు, దొమ్మేటి సత్యమోహన్, అప్పన శ్రీను, పితాని శెట్టి, కోట సత్తిబాబు, చింతపల్లి వెంకటేశ్వరరావు, అరిగెల శివ కళ్యాణ్, బూడిద లక్ష్మీపతి, వాసంశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యమాల వీరుడు 'వంగవీటి':**

**ఉమ్మడి తూర్పు జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి..**

బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం చేస్తున్న పోరాటంలో శత్రుమూకల దాడితో అసువులు బాసిన వంగవీటి మోహన్ రంగా అన్ని వర్గాల వారి మదిలో ఇప్పటికీ చిరంజీవిగా నిలిసి ఉన్నారని జనసేనపార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు అన్నారు. జనసేనపార్టీ మండలశాఖ అధ్యక్షులు దొమ్మేటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అరిగెల సూరిబాబు, మైపాల తాతాజీ, పితాని వెంకటేశ్వరరావు, పత్తి దత్తుడు, మంచాల నో, క్రాప దుర్గారావు, షేక్ యాకోబు, రవణం విజయ్, నందేపు శ్రీను, భోనగిరి భూషణం, గంద్రోతు దుర్గారావు, యేసు, మణికంఠ, బంధన రంగా, మంచాల కిషోర్ తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ యువతను విస్మరించిన వైసిపి ప్రభుత్వం జ్యోతుల నవీన్



జగ్గంపేట డిసెంబర్ 26 ప్రభాతవార్త నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తానని బూటకపు హామీలిచ్చి వారిని విస్మరించిందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు సోమవారం నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట టౌన్ లో నవీన్ పాదయాత్ర నిర్వహించారు. అంబేద్కర్ నగర్, శ్రీరామ్ నగర్, పద్మనాభ నగర్, మెయిన్ రోడ్, మర్రి మొక్క వీధి శెట్టి, బలిజిపేట, పల్లపు వీధి లలో అశేష జన వాహిని మధ్య ఈ పాదయాత్ర జరిగింది. ఈ పాదయాత్రకు మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకర పావని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ, బీసీ, కాపు మైనార్టీ యువతకు కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన 2000 రూపాయలు నిరుద్యోగ భృతి కూడా తీసివేసి నిరుద్యోగులపొట్ట కొట్టారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, జీను మణి బాబు, దేవరపల్లి మూర్తి, వేములకొండ జోగారావు, మంతెన నీలాద్రి రాజు, కొత్త కొండబాబు, జీను రాంబాబు, పీలా మహేష్, నండ్ల చిరంజీవి, కురుమల్ల నాగేశ్వరరావు, బోండా రాజేష్, కోడూరి రమేష్, నేదూరి గణేష్ పాల్గొన్నారు.

# ధరల పెరుగుదలతో కుదేలైన వ్యాపార రంగం



రావులపాలెం, డిసెంబరు 26 (ప్రభాతవార్త) : వైసీపీ ప్రభుత్వ హయాంలో ధరల పెరుగుదలతో వ్యాపార రంగం కుదేలైందని టీడీపీ అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి గంటి హరీష్ మాధుర్ అన్నారు. రావులపాలెంలో సోమవారం టీడీపీ నియోజకవర్గ వాణిజ్య విభాగం ఆద్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరీష్ మాధుర్ ముఖ్య అతిథిగా పాల్గొని వ్యాపారుల వద్దకు వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వ్యాపారి దగ్గరకు వెళ్లినా ధరల పెరుగుదలతో వ్యాపారాలు కుదేలయ్యాయని వాపోతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అందరి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని భరోసా ఇచ్చారు. కొత్తపేట వాణిజ్య విభాగం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకుడు సయ్యపురాజు రామకృష్ణంరాజు, కర్రి రామస్వామి, బోనం సత్యనాగేశ్వరరావు, బోళ్ళ వెంకటరమణ, నాలుగు మండలాల వాణిజ్య విభాగం నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆవ భూముల్లో జరిగిన అవకతవకలనుబయట పెట్టేందుకు స్థానిక ఎమ్మెల్యేచర్యలు తీసుకోవాలి



కోరుకొండ డిసెంబర్ 26 (ప్రభాతవార్త) కోరుకొండ మండలం బూరుగుపూడి సమీపంలో ఉన్న ఆవ భూములను ఇళ్ల నిర్మాణాల పేరుతో సేకరించిన భూములలో జరిగిన అవకతవకలను స్థానిక ఎమ్మెల్యే చిత్తశుద్ధితో వ్యవహరించి, కుంభకోణాన్ని బయటపెట్టి లబ్ధిదారులకు న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సేకరించిన భూముల కొనుగోలు వ్యవహారంలో జరిగిన అవకతవకలను ఆయా రైతుల ఎకౌంట్లో వేసిన సొమ్మును ఎవరెవరికి ట్రాన్స్ఫర్ అయ్యింది ఎవరు లబ్ది పొందారు అన్నది రైతు ఎకౌంట్లను ఆధారంగా తీసుకొని విచారణ జరిపితే నిజం బట్టబయలు అవుతుందని అన్నారు. ఆవ భూమి నివాసయోగ్యం కాదని ప్రెస్ మీట్ లలో కూడా గతంలో స్థానిక ఎమ్మెల్యే చెప్పడం జరిగిందని,ఇప్పటికీ అవకతవకలపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. కోర్టుకు సరైన ఆధారాలు ఇవ్వని కారణంగా కేసు కొట్టి వేయడం జరిగిందని, కోర్టుకు అప్పిలు చేసిన వారు పూర్తి ఆధారాలు ఎందుకు ఇవ్వలేదో అన్నది ప్రశ్నార్ధకంగా ఉందన్నారు. ఆవు భూముల్లో ఆర్థిక కుంభకోణం జరిగిందని సమాజం కోడే కూసిందని భూములు ఇచ్చిన రైతులకు ఎవరెవరికి ఎంత చేరిందన్నదానిపై చర్యలు ఏమైనా తీసుకున్నారా అని అన్నారు.

# పిఠాపురం లో హమాలీ కార్మికుల నిరసన



పిఠాపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీ కార్మికులు పిఠాపురం పట్టణంలో నిరసనకు దిగారు. సోమవారం రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు స్థానిక యం.యల్. యస్ (ఎఫ్ సి ఐ గొడౌన్ ) పాయింట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కూలీ మేస్త్రీలు సిద్దా వెంకటరమణ, ఆలమూరు రమణలు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో యు.కొత్తపల్లి, పిఠాపురం గొల్లప్రోలు, మండలాలోని రేషన్ షాపులకు పట్టణ పరిధిలో ఉన్న ఎం.ఎల్.ఎస్ పాయింట్ 2 నుండి ప్రభుత్వం సరఫరా చేస్తున్న వాటిని ఎగుమతి చేయడం జరుగుతుందని, అదేవిధంగా బఫ్ఫర్ (యం.యల్.యస్ 1) యింట్ నుండి దిగుమతులు జరిగేవి అన్నారు. కానీ నేడు ప్రభుత్వం బఫర్ పాయింట్ నుండి నేరుగా రేషన్ షాపులకు ఎగుమతి చేసేందుకు ప్రాణాలికల చేయడంతో అందుకు అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. దాంతో దాదాపు పిఠాపురం నియోజకవర్గ పరిధిలో ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద పనిచేస్తున్న హమాలీ కార్మికుల జీవితాలు రోడ్డుపాలయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. 35 సంవత్సరాలుగా హమాలీ కార్మికులుగా పనిచేస్తున్నామని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల వందల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి దాపురించిందన్నారు. ఎంతో వయ ప్రయాసలకు వచ్చి హుదూద్ పరిస్థితుల్లోనూ, తుఫాను విపత్తుల్లోనూ, కరోనా మహమ్మారి ప్రాణాలు అరిస్తున్న సమయాలలోనూ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పనిచేశామన్నారు. ప్రభుత్వం మా కుటుంబాలకు భద్రత కల్పించి మంచి నిర్ణయం తీసుకునేంతవరకు హమాలీ కార్మికులను కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వవ స్పందించకుంటే రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు నిరసన కార్యక్రమం మరింత ఉదృతం చేస్తామన్నారు. ప్రభుత్వం సదాలోచనతో హమాలీ కూలీలను ఆదుకోవాలి విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిద్ధా శ్రీనివాసరావు, వాకపల్లి చిట్టిబాబు, వేమగిరి వీరభద్రరావు, వేమగిరి శ్యామ్ సుధీర్, ఇరుగుల ఏసుబాబు, ముమ్మిడి కొండబాబు, నామ సత్తిబాబు, పల్నాటి నాగేశ్వరరావు, కొండపల్లి గంగ, గారపాటి నాగబాబు, ఎం. రాంబాబు,మాదేపల్లి రామకృష్ణ, ఆలమూరు వెంకటరమణ, బసవయ్య, శీను తదితరులు పాల్గొన్నారు

# చదువులమ్మ చెట్టు నీడలో స్నేహితులు...



అమలాపురం రూరల్ , డిసెంబర్ 26, (ప్రభాతవార్త): ఆ చదువులమ్మ చెట్టు ఎందరినో అక్కున చేర్చుకుంది... అందరికీ ఉన్నత విద్యను అందించింది... వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసింది. అటువంటి చదువులమ్మ చెట్టు నీడలో సోమవారం స్నేహితులంతా ఒకటయ్యారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎంతో ఉత్సాహం...ఉల్లాసంగా గడిపారు. వయసు, వృత్తులను సైతం పక్కనపెట్టి మనమంతా స్నేహితులమన్న నినాదాన్ని చాటారు. వారే అమలాపురం ఎస్ కే బిఆర్ కళాశాలలో 1980-83 సంవత్సరంలో బీకాం చదివిన పూర్వ విద్యార్థులు. అమలాపురం ఎస్ కే బిఆర్ కళాశాలకు యావత్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పేరు ఉంది. అటువంటి కళాశాలలో 1980-83లో పలువురు విద్యార్థులు బీకాం విద్యాభ్యాసం పూర్తి చేశారు. వారంతా ప్రస్తుతం ఉద్యోగం, వ్యాపారం, ఇతర వృత్తుల్లో స్థిరపడ్డారు. బిజీ బిజీగా కాలం గడుపుతున్నారు. అయినప్పటికీ స్నేహితులమంతా ఒకచోటకు చేరాలన్న ఆలోచన వారికి తట్టింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 42 సంవత్సరాల తరువాత వారంతా సోమవారం చదువులమ్మ తల్లి ఎస్ కే బిఆర్ కళాశాలలో కలుసుకున్నారు. అప్పటిలో గడిపిన మధుర క్షణాల జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఆట, పాటలతో ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఎన్నో ఏళ్ల తర్వాత స్నేహితులంతా ఒకచోటకు చేరడంతో వారి ఆనందానికి అవధులు లేవు. వయసు, చేస్తున్న వృత్తులను పక్కనపెట్టి అప్పటి విద్యార్థుల లాగే ఆనందాలను పంచుకున్నారు. అప్పటి అధ్యాపకులు బోధించిన నీతి సూత్రాలను గుర్తుకు తెచ్చుకున్నారు. అనంతరం కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యులు డి.ఎస్.ఎన్ రాజు, ప్రస్తుత ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార శాస్త్రి, అధ్యాపకులు పి విశ్వేశ్వరరావు, టి సుందర రామయ్య తో పాటు పలుర్ని ఘనంగా సత్కరించుకున్నారు.

## కాలనీ సమస్యలు తీర్చండి అంటూ కలెక్టరేట్ ఎదుట మహిళల ఆందోళన.



అమలాపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త : దాదాపు రెండు దశాబ్దాలుగా రోడ్లు,త్రాగు నీరు లేని తమ కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అమలాపురం రూరల్ మండలం జనుపల్లి గ్రామ పంచాయితీ న్యూ కాలనీ మహిళలు జిల్లా కలక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.సోమవారం జరిగిన గ్రీవిన్స్ సందర్భంగా వీరంతా కలక్టరేట్కి తరలివచ్చారు. తమ సమస్యలు తీర్చండి అంటూ ఆందోళన చేశారు.మాకు కాలనీ ఇచ్చారు కానీ గత పది హేడేళ్ళుగా ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి గాని రాజకీయ నాయకులు గాని తమ సమస్యలు పరిష్కరానికి పట్టించుకున్న దాఖలాలు లేవని, ఓట్ల వరకు మాత్రమే మమ్ములను పరిమితం చేశారని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా తమకు ఇండ్ల స్థలాలు ఇచ్చారుగానీ ఇంతవరకు సరైన రోడ్డు గాని మంచి నీటి సదుపాయం గాని ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. పందులు, పాములు రావడం వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అదికారయంత్రాంగం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా కు వినతి పత్రం అందజేశారు.

## అభివృద్ధి లేక రాష్ట్ర ప్రజలు ఖర్మ అనుభవిస్తున్నారు....మాజీమంత్రి గొల్లపల్లి



మలికిపురం ప్రభాత వార్త డిసెంబర్ 26 : గ్రామాలలో అభివృద్ధి లేక రాష్ట్ర ప్రజలు ఖర్మ అనుభవిస్తున్నారని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. గూడపల్లి గ్రామంలో గ్రామశేఖ ఆధ్వర్యంలో జరిగిన ఇదేమి ఖర్మ రాష్ట్ర ప్రజలకు కార్యక్రమాన్ని నిర్వహించి ఆరు వందల గృహాలను సందర్శించి ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, పరిశీలకులుగా చిటికిల రామ్మోహనరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గ గ్రామాలలో రోడ్లు లేవని, రైతులకు వ్యవసాయానికి అనుకూలంగా వంతెనల నిర్మాణం గాని, కాల్వలకు గోడల నిర్మాణం గాని లేవని, కాల్వలను బాగుచేయడం కూడ లేదని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. గ్రామాలలో ప్రజలకు డ్రైనేజీ లు గాని, మంచి నీటి సౌకర్యం గాని లేవని అన్నారు. గృహ నిర్మాణ వ్యయం విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు నూతన గృహాల నిర్మాణాల ప్రయత్నాలు విరమించుకున్నారన్నారు. దీనికి తోడు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల తో సామాన్య ప్రజలు కుదేలు అయ్యారని, గ్రామాల్లో ప్రజలు స్పష్టంగా మార్పు కోరుకుంటున్నారని, చంద్రబాబు నాయుడు పరిపాలన కోసం ఎదురు చూస్తున్నారని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో మంగెన భూదేవి, చెల్లింగి సత్యనారాయణ, అడబాల సాయిబాబు, అడబాల యుగంధర్, రాపాక నవరత్నం, వైస్ ఎంపీపీ కందికట్ల నిర్మల, మోకా పార్వతి, బందెల పద్మ, దేవగుప్తాపు వెంకట గంగాధర్, సాగి సత్యనారాయణ రాజు, కడలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ సృష్టి కర్త చార్లెస్ బాబేజ్ జయంతి వేడుకలు




ఏలేశ్వరం డిసెంబర్ 25 (ప్రభాతవార్త): పట్టణంలో మార్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కంప్యూటర్ పితామహుడు చార్లెస్ బాబేజ్ 231వ జయంతి ఘనంగా నిర్వహించారు. సోమవారం మార్స్ కంప్యూటర్స్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు అడపా దుర్గారావు, విద్యార్థినీ విద్యార్థులు చార్లెస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు చార్లెస్ గొప్పతనాన్ని వివరించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు విద్యార్థులకు పంచారు. ఈకార్యక్రమంలో నిమ్మల వెంకటేష్, చప్పగడ్డి కావ్యశ్రీ, వి. రాకేష్, వగ్రీ లావణ్య, కొల్లి నవ్య, జున్ను సాయి దుర్గ, బొరగ సత్య శివకుమార్, దగ్గుపాటి అరుణ్ కుమార్, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

